తీరని రుణం... రైతుల రణం



# కాంగ్రెస్ సర్కారుపై రైతుల ధర్మాగ్రహం

• గర్జించిన గజ్వేల్ రైతులు




సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి. చిత్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు

• జనగామలో జంగ్ సైరన్



జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన రైతు ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి, దేవీప్రసాద్, క్యామ మల్లేశ్, రాకేశ్‌రెడ్డి తదితరులు

• నల్లగొండ నగారా




నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ధర్నాలో పోస్టర్ పట్టుకొని నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి.

• ఇచ్చోడలో రగిలిన రైతురణం



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ నేతృత్వంలో భారీ ర్యాలీ తీస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు

• రాజుకున్న ఆలంపూర్



జోగుళాంబ జిల్లా ఆలంపూర్ తహసీల్ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయుడు

• మెతుకుసీమ రణం




మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన రైతు దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

• కోరుట్ల కొట్లాట!



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో రైతు ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

• పట్టుబడుతున్న పటాన్‌చెరు



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదలలో రోడ్డుపై బైఠాయించిన బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు

• ఆదిలాబాద్‌లో ఆరని మంటలు



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

• గిరిజనం గోస




మెదక్ జిల్లా కొల్చారంలో జరిగిన ధర్నాలో తన రుణమాఫీ కాలేదని వసురాం తండాకు చెందిన గిరిజన మహిళా రైతు సక్రుబాయి ఆవేదన వ్యక్తం చేసింది.

• రణనినాదం



నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ధర్నా శిబిరంలో పోస్టర్ చేతబట్టి, పిడికిలెత్తి నినదిస్తున్న రైతు

• మహిళా రైతుల నిర్వేదం



మెదక్ జిల్లా కొల్చారంలో చేపట్టిన ధర్నాలో ఓ మహిళా రైతు ఆత్మహత్యాయత్నం చేసుకున్నది. పోతన్‌శెట్టిపల్లి చౌరస్తాకు చెందిన మహిళా రైతు మజీద్‌పల్లి వెంకటమ్మ తన ఆత్మహత్యతోనైనా ఈ ప్రభుత్వం కండ్లు తెరుస్తుందని, ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు.

## రుణమాఫీ.. పెద్ద మోసం: వేముల



బాల్కొండ/వేల్పూర్, ఆగస్టు 22: కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న రుణమాఫీ పెద్ద మోసమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ, వేల్పూర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న వేముల.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

2 లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు ఆంక్షలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. మాఫీ కాని వారు దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారు.. రైతులు పేపర్లు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగాల్నా? అని నిలదీశారు. బాల్కొండ నియోజకవర్గంలో 51 వేల మంది పంట రుణాలు తీసుకుంటే, మూడు విడతల్లో కలిపి 15,900 మందికి మాత్రమే మాఫీ చేశారని, మిగతా 36 వేల మంది పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

## ఇది దగాకోరు ప్రభుత్వం : వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, ఆగస్టు 22: ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పాడని బీఆర్‌ఎస్ నేత, ఎఫ్‌డీసీ ఆజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. ఇచ్చిన మాటకు విలువ లేకుండా కొర్రీలు పెట్టి సగం మందికి కూడా రుణమాఫీ చేయకపోగా అబద్ధాలతో కాలం గడుపుతున్నాడని విమర్శించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ అసమర్థత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు రూ.41 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి తీరా రూ.17వేల కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## పోరాటం ఆగదు: పటోళ్ల కార్తీక్‌రెడ్డి



అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత వచ్చిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పటోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. ఏ ఒక్క హామీని సరిగ్గా అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వంలో రైతులు ఎంత మోసపోయారో అందరికి బాగా తెలుసని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జనాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముతలేరని భావించిన ముఖ్యమంత్రి దేవుళ్ల మీద ఒట్లు వేసి ఆగస్టు 15వరకు రుణమాఫీ చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు.

## రైతు నెత్తిన ముఖ్యమంత్రి రేవంత్ శఠగోపం: ఎర్రబెల్లి



తొర్రూరు, ఆగస్టు 22: నూరుశాతం రుణమాఫీ పేరున రైతు నెత్తిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శఠగోపం పెట్టారని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తొర్రూరులో నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడుతూ.. అర్హులైన వారందరికి పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింపచేసే వరకు రైతుల వెంట నిలిచి పోరాటం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన వారే రుణమాఫీ విషయంలో ఆందోళన చేస్తున్నారని, పూర్తి స్థాయిలో రుణాన్ని మాఫీ చేసే వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. రుణమాఫీపై సీఎంతోపాటు మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## 9 నెలల్లోనే రోడ్డెక్కించారు: సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే రైతును రోడ్డెక్కించారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు. వనపర్తిలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ పేరుతో సర్కార్ రైతును నిలువునా ముంచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల నుంచి భంగపాటు తప్పదని హెచ్చరించారు. మాఫీపై ఆర్థిక, రెవెన్యూ, వ్యవసాయ మంత్రు మాటలకు, లెక్కలకు పొంతన లేదన్నారు. రాష్ట్రంలో 70 లక్షల రైతు కుటుంబాలుంటే.. కొద్ది మందికి మాత్రమే మాఫీచేసి గారడీ చేసిందని దుయ్యబట్టారు. ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## తీర్చిన అప్పుకు క్లియరెన్స్ లేక.. రుణమాఫీ కాలేదు



నా భార్య పేరు మీద ఉన్న భూమిపై అన్నపురెడ్డిపల్లి ఏపీజీవీబీలో రూ.1.15 లక్షల పంట రుణం తీసుకున్నాం. తరువాత ఆ భూమిని మా కొడుకు పేరు మీదికి బదలాయించాం. దీంతో సాగుభూమి లేకుండా రుణం ఉండకూదదంటూ బ్యాంకు అధికారులు చెప్పడంతో ఈ ఏడాది మార్చిలో ఆ రుణం మొత్తాన్ని బ్యాంకుకు తిరిగి చెల్లించాం. కానీ.. రుణం మొత్తం చెల్లించినట్టు క్లియరెన్స్ ఇవ్వలేదు. అదే అన్నపురెడ్డిపల్లి ఏపీజీవీబీలో నా పేరు మీద ఉన్న రూ.1.68 లక్షల పంట రుణం మాఫీ కాలేదు. అధికారులను అడిగితే.. నీ భార్య పేరుతోనూ, నీ పేరుతోనూ కలిపి రూ.2 లక్షలపైగా రుణం ఉన్నందున కాలేదని చెప్పారు. నా భార్య పేరుతో ఉన్న క్రాప్ లోన్ మొత్తాన్ని మార్చిలోనే చెల్లించానని చెప్పడంతో బ్యాంకు నుంచి నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకోవాలని సూచించారు. నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చి అధికారులకు ఇవ్వడంతో రుణమాఫీ కోసం మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సలహా ఇచ్చారు.

**-పలగాని పుల్లయ్య, రైతు, బుచ్చన్నగూడెం, అన్నపురెడ్డిపల్లి, భద్రాద్రి జిల్లా**

**MSME-TOOL ROOM, HYDERABAD**
**(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)**
(A Government of India Society, Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad-500037 (TS) INDIA.

*In Collaboration with*
The University College of Engineering (Autonomous), a premier Institution of the Osmania University, Hyderabad (NAAC A+ Grade).

**M.E. COURSE DETAILS**

**REQUIRED QUALIFICATION**

| | |
|---|---|
| M.E. MECHANICAL CAD/CAM (MECC): M.E. TOOL DESIGN (METD) | B.E. / B.Tech. in Mechanical/ Production / Mechatronics or equivalent from AICTE approved institution. Minimum of 55% marks in the qualifying examination. |
| M.E. DESIGN FOR MANUFACTURE (MEDFM) | B.E./B.Tech. in Mechanical /Production/Mechatronics/Automobile/ Aeronautical or equivalent from AICTE approved institution. Minimum of 55% of marks in the qualifying examination. |
| M. E. MECHATRONICS | B.E./B.Tech in Mechanical /ECE/EEE/EIE/Mechatronics/ Automobile /Aeronautical Engineering or equivalent from AICTE approved institution. Minimum of 55% of marks in the qualifying examination. |

Application Fee: Rs.1500/- for General Category and Rs. 750/- for SC/ST Category.
Mode of Payment: Through link provided in online application format (Detailed steps for online payment can be found from prospectus).
Contact Details: Admission Desk at Diploma Block, Phone No.: 9502405170, 040-29561795,
E-Mail: training@citdindia.org, Website: www.citdindia.org

AGE LIMIT: 45 YEARS
DURATION OF STUDY
2 YEARS (4 SEMESTER)
HOW TO APPLY SCAN QR

| | |
|---|---|
| Commencement of Online Application | 03-06-2024 (Monday), from 11:00 AM |
| Closing of Online Application | 28-08-2024 (Wednesday) at 11:59 PM |
| Mode of Selection | On merit basis |

Further details can be obtained from prospectus available on Institute website 'www.citdindia.org' under the link "M.E. Admissions-2024"
Sd/-
PRINCIPAL DIRECTOR